# రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడండి

**పాణ్యం, సెప్టెంబర్ 16(ఆంధ్రప్రభ):** మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సజావుగా యూరియా, ఇతర రకాల ఎరువుల కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఎంపీపీ హుస్సేన్ బి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల స్థాయి వివిధ శాఖ అధికారులు ఇచ్చిన శాఖా పరమైనటువంటి అంశాలను, నివేదికలను, సభ్యుల సమక్షంలో సమావేశంలో వివరించారు. అందులో వచ్చిన చిన్నపాటి సమస్యల పట్ల ఎమ్మెల్యే సంబంధిత అధికారులను వివరణ కోరారు. అనంతరం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తవుతుందని సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అయితే అధికారులు వాటిని ఏమరపాటుతనంతో నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. ఖరీఫ్ కాలం నుంచి రైతులకు ఎరువుల కొరత ఉందని, అక్కడక్కడ వస్తున్నటువంటి సమాచారం మేరకు అధికారులు మండలంలోని ఇతర గ్రామాలకు ఏ మోతాదులో కావాలని తమకు సూచిస్తే జిల్లా కలెక్టర్ ద్వారా వాటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండలంలోని కవులూరు గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ల మార్పుకు విద్యుత్ శాఖ సిబ్బంది తక్షణమే స్పందించి ఆ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో ముఖ్యంగా విష జ్వరాలను ప్రభలుతున్నాయని , విష జ్వరాల చికిత్స నేపథ్యంలో గ్రామాలలో వైద్య సిబ్బంది పర్యటించి వారి జాబితాను తయారుచేసి తగిన చికిత్స ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. ఏఒక్కరికి కూడా జ్వరం వచ్చిన 15రోజులపాటు విడవడం లేదని, చిన్నారులకు జ్వరం వస్తే పాఠశాలలకు డుమ్మా కొడుతున్నారని, ఈ విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండి తగిన ఏర్పాట్లు చేసి ప్రజలను ఈ జ్వరాల నుండి కాపాడాలని తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు, పారిశ్యుద్ధము, ప్రతిరోజు నిరవధికంగా నిర్వహించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడ కూడా వర్ష పునీరు నిలువ లేకుండా చేయాలని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్,గ్రామపంచాయతీ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు.బలపనూరు పశువైద్యాధికారి పుల్లయ్య,సిబ్బంది,ఆధ్వర్యంలోఎమ్మెల్యే జాతీయ గాలికుంటు టీకా వ్యాధి కార్యక్రమాల పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత, పంచాయతీరాజ్ ఏఈ మహబూబ్ బాషా,వివిధ మండలస్థాయిఅధికారులు,ఎంపీటీసీలు,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.



వ్యాధి టీకాల పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

# రైతుల కోసమే ప్రత్యేక క్యాంపులు



పశువులకు టీకాలు వేస్తున్న ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

**ప్యాపిలి, సెప్టెంబర్ 16, (ఆంధ్రప్రభ) :** కూటమి ప్రభుత్వం రైతుల కోసమే ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తుందని, పశువులను దృష్టిలో ఉంచుకొని గాలికుంటు వారోత్సవాలు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పశువైద్యశాలలో ఏడి విక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి హాజరయ్యారు.పశువులకు స్వయంగా గాలికుంటు వ్యాక్సిన్‌ను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం వివిధ దఫాలుగా రైతులను దృష్టిలో ఉంచుకొని అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అత్యధికంగా రైతులకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పశుసంవర్ధక రంగం రైతుల ఆర్థిక పరిస్థితి బలోపేతానికిఅధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. పశువుల ఆరోగ్యం కాపాడేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. గాలికుంటు వ్యాధి నిర్మూళన కోసం ఈయొక్క టీకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భారతి, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, లక్ష్మినారాయణ యాదవ్, ఖాజాపీరా, అంకిరెడ్డి, ఎస్ఈ రమేష్‌గౌడ్, చల్లా వీరాంజనేయులు,రామ్మోహన్ యాదవ్, కొంగనపల్లి మధు,రాజా రవి,వార్డుమెంబర్ వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, గుడిపాడు వెంకటరెడ్డి, మధు, చల్లా అనుదీప్, ఎస్‌కె వలి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుప్పకూలి పడిపోయిన
ఎస్సై ఆర్పీఎఫ్ లక్ష్మణ్ నాయక్

# విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన ఎస్సై

**డోన్ టౌన్, సెప్టెంబర్ 16, (ఆంధ్రప్రభ) :** డిఆర్ఎం ఎస్.గుప్తా ప్లాట్ ఫామ్ మరియు స్టేషన్ అభివృద్ధి నిమిత్తం పర్యవేక్షించి వెళ్లిన కొద్ది సమయానికి ఎస్సై ఆర్పీఎఫ్ కే.లక్ష్మణ్‌నాయక్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మృతుడు రెండు సంవత్సరాలకు పైగా డోన్ రైల్వే స్టేషన్లో ఎస్సై ఆర్పీఎఫ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. డిఆర్ఎంరావడంతో విధులలో పాల్గొన్నారు. డిఆర్ఎం వెళ్లిన కొద్ది సమయానికి డోన్ రైల్వే స్టేషన్లో విధులలో ఉన్న కెలక్ష్మణ్ నాయక్ (57) సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ మెట్ల దగ్గర కుప్పకూలి పడిపోయాడు. జిఆర్పిఎఫ్ పోలీసులు డాక్టర్‌కు సమాచారం ఇవ్వగాడాక్టర్ నరసింహ నిశాంత్ సంఘటన స్థలానికి వచ్చి పర్యవేక్షించాడు. అక్కడి నుండి రైల్వే హాస్పిటల్ కు తరలించి పరీక్ష నిర్వహించగా చనిపోవడం జరిగిందని తెలియజేశారు. రైల్వే ఇన్స్పెక్టర్ ఐపిఎఫ్ నాగభూషణం కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**డోన్ రూరల్, సెప్టెంబర్ 16, (ఆంధ్రప్రభ) :** మండలంలోని చిన్న మల్కాపురం గ్రామంలో ఉండే మధుకుమార్ కుటుంబ సభ్యులకు, డోన్‌ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందించారు. గత సంవత్సరం థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో కిడ్నాప్‌కు గురైన మధు కుమార్‌ను సురక్షితంగా విడిపించేందుకు ఎమ్మెల్యే వ్యక్తిగతంగా ముందడుగు వేసి, ఆ సమయంలో ఖర్చైన మొత్తం తిరిగి ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ హామీని నిలబెట్టుకుంటూ, సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే మధుకుమార్ కుటుంబ సభ్యుల చేతికి అందజేశారు. ఈ సందర్భంగా మధు కుమార్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమను ఆదుకున్నందుకు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం, తమ కుటుంబానికి ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని కలిగించిందని, ఎల్లప్పుడూ మా కుటుంబానికి మద్దతుగా నిలుస్తున్న నాయకులకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



చెక్కును బాధిత కుటుంబీకులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కోట్లసూర్యప్రకాష్‌రెడ్డి

# మూట్ కోర్ట్ ఫలితాల్లో జాతీయస్థాయిలో రాణింపు

**డోన్ అర్బన్, సెప్టెంబర్ 16, (ఆంధ్రప్రభ) :** జాతీయస్థాయిలో నిర్వహించిన మూట్ కోర్ట్ ఫలితాల్లో డోన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ఎన్.నరసింహుడు, ఎన్.లావణ్యలకుమార్తె తిరుపతి అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాలలో లా విద్యను అభ్యసిస్తుంది. ఈ కళాశాల నుంచి మొదటి రన్నరప్ ప్రైజ్‌తో పాటు క్యాష్ అవార్డును లా కమిషన్ ఆఫ్ ఇండియా హానరబుల్ చైర్‌పర్సన్ జస్టిస్ దినేష్ మహేశ్వరి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఎమ్మెస్ జస్టిస్ జ్యోతిసింగ్ మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయకుమార్ శుక్ల చేతులమీదుగా గుజరాత్‌లో మా కూతురు ఎన్.సాహితి అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు మంగళవారం సంతోషాన్ని వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని పరుల్ యూనివర్శిటీ సంవిధాన్ పే చర్చా-2025లో 110విశ్వ విద్యాలయాలు పాల్గొన్నాయని, ఈ పోటీల్లో తోటి న్యాయవాది నరసింహుడు గారి కుమార్తె. ఎన్ సాహితి. పాల్గొని రన్నరప్ ప్రైజ్‌తో పాటు క్యాష్ అవార్డును కైవసం చేసుకున్నందుకు న్యాయవాదులు డోన్‌బార్‌అసోసియేషన్ అధ్యక్షులు శీలం భాస్కర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి ఏన్ మద్దయ్య, సీనియర్ న్యాయవాదులు హరి మురళీధర్ రావ్, కోట్ల హరి చంద్రారెడ్డి, ఏం.నాగభూషణంరెడ్డి,కానాలమహేష్, వేణుగోపాల్ గౌడ్, ఆంజనేయులుగౌడ్,ఎస్టీహరుణ్,రామలింగయ్య, మద్దిలేటి, డోన్ బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



జాతీయస్థాయిలో రాణించిన సాహితి

# 21 ఆంజనేయస్వామి పల్లకిసేవ

**డోన్ అర్బన్, సెప్టెంబర్ 16, (ఆంధ్రప్రభ) :** డోన్ కొండపై వెలసినతిరుమల వీరాంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 21వ తేదీన అదివారం అమావాస్య రోజున సాయంత్రం స్వామి వారి పల్లకిసేవతో గిరి ప్రదర్శనం, హనుమాన్ చాలీసా, మరియు మంగళహారతి, తీర్థ ప్రసాదం, అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అర్చకులు లక్ష్మణస్వామి మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రజలు ప్రతి నెల అమావాస్యకీ ఈ పుణ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అని స్వామి వారి సేవా చాలా గొప్పదని లోకాకళ్యాణార్థంఈసామూహిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందరు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

# సమస్యలను పరిష్కరించాలి

**ఓర్వకల్, సెప్టెంబర్ 16, (ఆంధ్రప్రభ) :** విద్యుత్ కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఏపీ పవర్ జేఏసీ ఆధ్వర్యంలో రెండవ రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారునన్నారు. ఓర్వకల్ మండలం నన్నునన్నూరు400కెవి సబ్ స్టేషన్లో పని చేస్తున్న విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కార నిమిత్తం ఏపీ పవర్ జేఏసీ అధ్యర్యంలో మంగళవారం రెండ వా రోజున నల్ల బ్యాడ్జీలు ధరించినిరసర తెలిపారు. సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తెలంగాణ తరహాలో సంస్థలో విలీనం చేసుకొని దశల వారీగా రెగ్యులర్ చేయాలి. సుప్రీం కోర్టు ఇచ్చిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.మాకు ఇవ్వ వలసిన ఐరియర్స్ వెంటనే అమలు చేయాలి. అని వారి డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఆందోళ నను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఓబులేషు, బాలసౌరి, మంజునాథ్,గ్యాంగ్ మహేష్,కృష్ణ రమేష్ ఎమ్ఆర్టి శివ, పెద్ద శ్రీనివాసుడు,తదితరవిద్యుత్ కాంట్రాక్టర్లు కార్మికులు అందరూ కలిసి ఏపీ పవర్ జైఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జ్ నిరసర ఘనంగా తెలిపారు.



ఎంపీడీఓను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోల జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-09-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942513315 | బద్రి ఎస్ ప్రకాష్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



यूनियन बैंक Union Bank of India

**పద్మావతినగర్ శాఖ**
పద్మావతినగర్, నంద్యాల, నంద్యాల జిల్లా
ఇ-మెయిల్: ubin0827681@unionbankofindia.bank

**అమ్మకం గురించి తెలుపుతూ రుణగ్రహీతకు నోటీస్ (30 రోజుల నోటీస్)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6 (2)/ 8(6)**

వారికి

1) శ్రీ కేశం శ్రీనివాసులు (రుణగ్రహీత) తండ్రి కేశం చంద్రుడు డి.నెం.2-432, పెద్దకొట్టాల, నంద్యాల - 518 502, 2) శ్రీమతి కేశం ఆదిలక్ష్మి (సహ-రుణగ్రహీత) భర్త కేశం శ్రీనివాసులు డి.నెం.2-432, పెద్దకొట్టాల, నంద్యాల - 518 502, 3) శ్రీ దూదేకుల దస్తగిరి (సహ-దరఖాస్తుదారు) తండ్రి దూదేకుల సయ్యద్‌బాయ్ ఇంటి నెం.4-314, మున్సిపల్ హైస్కూల్ రోడ్డు, నంద్యాల - 518 501,

విషయం: సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్ నకు రావలసిన బకాయి మొత్తాన్ని రాబట్టుట కొరకు శ్రీ కేశం శ్రీనివాసులునకు చెందిన ఆస్తి యొక్క విక్రయం.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పద్మావతినగర్ శాఖ (27681),** హామీగల రుణదాత నిర్దేశించిన సమయం లోపు బకాయిలు చెల్లించవలిసినదిగా మిమ్ములను కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది: **24.10.2024** నకు కారణం అయినారు.

నిర్దేశించిన కాలవ్యవధి లోపు సదరు నోటీసు పాటించుటలో మీరు విఫలమైనందువలన అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6/8 తో చదువుకునే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద హామీ గల ఆస్తులను **16-01-2025**న స్వాధీన పరుచుకున్నారు.

హామీగల ఆస్తి స్వాధీనత చేపట్టిన పిమ్మట కూడా, బ్యాంక్ నకు మీ నుండి బకాయి మొత్తం చెల్లించబడలేదు. అందువలన ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులు గడచిన తరువాత బహిరంగ ఇ-వేలము నిర్వహించుట ద్వారా దిగువ పేర్కొనబడిన ఆస్తి ఆన్‌లైన్ విధానం ద్వారా విక్రయించవలసి వస్తున్నది.

ఆస్తి యొక్క రిజర్వు ధర తో పాటు ఇ-వేలము యొక్క తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించనున్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరాలు విడిగా మీకు తెలియజేయ బడతాయి.

అందువలన అమ్మకము నోటీసు ప్రచురణ తేది ముందు వరకు బ్యాంకు వారికి అయిన ఖర్చులు మరియు చార్జీలు మరియు వ్యయాలు, తదుపరి వడ్డీ తో పాటు బ్యాంకు వారి బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు తదుపరి ఎటువంటి చర్య తీసుకొనబడదు మరియు చట్టం యొక్క సెక్షన్ 13(8) లో నిర్దేశించిన విధముగా మీరు మీ ఆస్తిని విడిపించుకొనగలరు.

**షెడ్యూల్ ఆస్తి**

సర్వే నెం.2307/4పైకి, డి.నెం.29/207/110-ఎ1, విస్తీర్ణం 75.08చ.గ.ల భూమి ఎస్‌బిఐ కాలనీ, నంద్యాల, నంద్యాల రెవెన్యూ పరిధి ఎస్ఆర్ఓ జిల్లా, నంద్యాల జిల్లా పరిధిలో ఉన్న శ్రీ కేశం శ్రీనివాసులునకు చెందిన నివాసభూమి మరియు భవనం పూర్తిగా. సరిహద్దులు : తూర్పు : 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర : నాయక్ యొక్క స్థలం, ఉత్తరం : చాకలి మనోహర్ యొక్క స్థలం, దక్షిణం : దండు సుబ్బారాయుడు యొక్క స్థలం.

ప్రదేశం:నంద్యాల
తేది:10-09-2025,

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా